క్లుప్తంగా

తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీఓ అశోక్‌రెడ్డి

నకిరేకల్ : పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం నల్లగొండ ఆర్డీఓ యానాల అశోక్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజావాణి ఫిర్యాదుల గురించి, ఇతర పెండింగ్ సమస్యలపై ఆరా తీశారు. రెవెన్యూకు సంబంధించి ఎలాంటి ఫైల్స్ పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ జమురుద్దీన్, రాజు ఉన్నారు.

అధికారిపై చర్యలు తీసుకోవాలని వినతి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

నల్లగొండ : జిల్లాలో కలెక్టర్, తదితర ఉన్నతాధికారులకు ఎలాంటి సమాచారం లేకుండా అవుట్ సోర్సింగ్ ఇచ్చిన గిరిజన ఉన్నతాధికారిపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కమ్మంపాటి శంకర్ గురువారం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం సంబంధిత గిరిజన ఉన్నతాధికారిపై చర్యలు తీసుకోవాలని లేకుంటే సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వినతిలో తెలిపారు. ఆయన వెంట సంఘం నాయకులు ఆకారపు నరేష్, మల్లం మహేష్, నవదీప్, కిరణ్, స్పందన, సిరి, కోటేష్ ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి

చిట్యాల : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని డీసీసీబీ వైస్‌చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ అన్నారు. గురువారం మండలంలోని గుండ్రాంపల్లిలో ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్మనుల విజయకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, నాయకులు నర్రా మోహన్‌రెడ్డి, ఏనుగు రఘుమారెడ్డి, అద్దెల లింగారెడ్డి, అంతటి వెంకటేష్, అంతటి నర్సింహ, బండ కిష్టయ్య, దుబ్బ కుమారస్వామి, బండ అంజయ్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

తిప్పర్తి : మండలంలోని దుప్పలపల్లి గ్రామంలో లయన్ గట్టుపల్లి అశోక్‌రెడ్డి జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు సుమారు 150మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు రూ.50వేల విలువ గల డెస్క్ బెంచీలను లయన్ డాక్టర్ నర్ర గోపాల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మల్టీపుల్ కోఆర్డినేటర్ గోలి అమరేందర్‌రెడ్డి, జిల్లా ఉప గవర్నర్ కేవీ ప్రసాద్, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, హెచ్‌ఎం శ్రీనివాస్, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మర్రిగూడ : మండల కేంద్రంలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పోలేపల్లి రాములు, కార్యదర్శిగా నక్క నరసింహ, ఉపాధ్యక్షుడిగా మాడుగుల శ్రీను, కోశాధికారిగా మంజుల, ఉపాధ్యక్షురాలిగా జిల్లా అమృత, సహాయ కార్యదర్శిగా రమావత్ రాజునాయక్‌తో పాటు మరో 15మందిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ కమిటీ..

చండూరు : మండల కేంద్రంలో గురువారం ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కొత్త ఆంజనేయులుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా వర్కాల కిరణ్‌కుమార్, కోశాధికారి తుమ్మల ఆంజనేయులు, ఇన్‌చార్జ్ నల్ల స్వామిగౌడ్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీతో జిల్లా అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ, జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట మోహన్‌రెడ్డి, పున్న రామకృష్ణ, లక్ష్మణ్, నక్క జానయ్య, శ్రీను, మల్లేష్ పాల్గొన్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత

- అందని ద్రాక్షలా పశువైద్య సేవలు
- సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్న మూగజీవాలు



కొత్తపేటలో సిబ్బంది లేక మూతబడిన పశువైద్య కేంద్రం

కేతేపల్లి : మూగజీవాలకు వైద్యసేవలు అందని ద్రాక్షలా మారింది. మండలంలోని పశువైద్యశాలల్లో సిబ్బంది కొరత వేధిస్తుండడంతో పాటు సరిపడా వసతులు లేక పశువులకు సరైన వైద్యం అందడం లేదు. పశువైద్యశాఖలో గడిచిన పదేళ్లలో పదవీ విరమణలే తప్ప కొత్త నియామకాలు చేపట్టకపోవడంతో సిబ్బంది లేక అత్యవసర సమయంలో మూగజీవాలకు సరైన వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి. మండలంలోని రెండు పశువైద్య కేంద్రాలతో పాటు నాలుగు సబ్‌సెంటర్‌లు ఉన్నాయి. ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పశుసంవర్ధక శాఖలో పోస్టుల భర్తీకి మోక్షం కలగక పోదా అని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

మండలంలో 9పోస్టులు ఖాళీ..

మండల కేంద్రం కేతేపల్లితో పాటు కొప్పోలు గ్రామంలో పశువైద్య కేంద్రాలు, కాసనగోడు, కొత్తపేట, చెర్కుపల్లి, తుంగతుర్తి, భీమారం గ్రామాలలో 5 సబ్‌సెంటర్‌లు ఉన్నాయి. మండలంలో ఇద్దరు డాక్టర్లతో పాటు ఏడుగురు పారావెట్ స్టాఫ్, మరో ఏడుగురు ఆఫీస్ సబార్డినేట్లు ఉండాలి. అయితే ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు పారావెట్ స్టాఫ్, ఇద్దరు ఆఫీస్ సబార్డినేటర్లు మాత్రమే ఉన్నారు. 9పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అధికారులు తెలిపిన గణాంకాల ప్రకారం మండలంలో ఆవులు, ఎద్దులు సుమారుగా 2500, గేదెలు 8200, మేకలు, గొర్రెలు 21,500 ఉన్నాయి. మండలంలోని 80శాతం మంది రైతులు వ్యవసాయం, పాల వ్యాపారంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. పశు సంపదకు అనుగుణంగా సిబ్బంది లేకపోవడంతో పశువులకు సరైన సమయంలో వైద్యం అందక మృత్యువాత పడుతున్నాయి.

ఇన్‌చార్జ్ వచ్చే వరకు ఆగాల్సిందే..

పశువైద్యశాలల్లో పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో కాసనగోడు, కొత్తపేట సబ్‌సెంటర్లను మూసివేశారు. ఆయా గ్రామాల్లో పశువులకు వైద్యం అవసరమైతే రైతులు మండల కేంద్రం కేతేపల్లికి తీసుకరావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇక ఉన్న సిబ్బంది ఎక్కడ ఉంటారో.. ఏరోజు ఏ గ్రామానికి వస్తారో తెలియని పరిస్థితి. ఒకొక్క సిబ్బంది మూడు సబ్‌సెంటర్లకు వెళ్లి రావాల్సివస్తుండడంతో సరైన సేవలు అందించలేకపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పశువైద్యశాలల్లో పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి పశువులకు వైద్యం అందించాలని రైతులు కోరుతున్నారు.

ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాము



మాగ్రామంలో ఉన్న పశువైద్య ఉపకేంద్రానికి సిబ్బంది రావడం లేదు. పశువులకు జబ్బు చేసినప్పుడు ప్రైవేట్ వైద్యంపై ఆధారపడాల్సి వస్తుంది. దీంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాము. అధికారులు స్పందించి పశువైద్య సిబ్బందిని నియమించాలి.

– జనగం వెంకన్న, రైతు, కొత్తపేట

సరిపడా సిబ్బంది లేరు



మండలంలోని పశువైద్యశాలలు, సబ్‌సెంటర్‌లలో సరిపడా సిబ్బంది లేరు. ఉన్న సిబ్బందిని అన్ని గ్రామాలకు పంపించి వైద్య సేవలు అందిస్తున్నాము. ఒక్కో కేంద్రంలో వారంలో రెండు రోజులు అందుబాటులో ఉంటున్నారు. అత్యవసర సమయంలో రైతుల నుంచి సమాచారం వస్తే వెళ్లి వైద్యసేవలు అందిస్తున్నాము.

– నవజీవన్, మండల పశువైద్యాధికారి, కేతేపల్లి

వందశాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

- జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య

మునుగోడు : ప్రతి గ్రామంలో వందశాతం ఇంటి పన్ను వసూలు చేసి ట్రెజరీలో జమచేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటయ్య కార్యదర్శులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన వారికి పలు సూచనలు చేశారు. గ్రామాలల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టళ్లను పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించాలన్నారు. అంతే కాకుండా ప్రజలకు సురక్షితమైన మంచినీరు సరఫరా చేయడంతో పాటు డ్రెయినేజీలు ప్రతి రోజు శుభ్రం చేయించాలన్నారు. రోజు ఉదయానే ఇళ్లలోని తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరించి డంపింగ్‌యార్డులకు తరలించాలని ఆదేశించారు. సమావేశంలో డీఎల్‌పీఓ కె.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శాంతకుమారి, ఎంపీఓ స్వరూపరాణి తదితరులు ఉన్నారు.

నేడు వైకుంఠ ఏకాదశి



రామాలయంలో బారికేడ్లు కడుతున్న కార్మికులు



తోరణాలు కడుతున్న కార్మికులు

రామగిరి(నల్లగొండ) : ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తులు వైకుంఠ ఏకాదశిని జరుపుకోనున్నారు. ఈ రోజు ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే మంచి కలుగుతుందని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని పలు ఆలయాలు వైకుంఠ ఏకాదశి ఉత్సవానికి సిద్ధమయ్యాయి. తెల్లవారుజాము నుంచి వైకుంఠ నారాయణుడిని అలంకరణలో ఉత్తవ ద్వారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఇందుకోసం ఆలయ సిబ్బంది ఉత్తర ద్వారం ఎదురుగా ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం భక్తులు ఇబ్బందులు కలగకుండా ప్రసాద కౌంటర్, తాగునీటి సౌకర్యం కల్పించారు.

పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- చండూరు ఆర్డీఓ శ్రీదేవి



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఆర్డీఓ శ్రీదేవి

మర్రిగూడ : ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చండూరు ఆర్డీఓ వి.శ్రీదేవి అన్నారు. గురువారం మండలంలో 94మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను తహసీల్దార్ కార్యాలయంలో ఆమె పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, డీటీ జూటూరు తారకరామన్, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, వెన్నమనేని రవీందర్‌రావు, రాందాస్ శ్రీనివాస్, యాదయ్య, దామోదర్‌రావు, శ్రీనివాస్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన ఉండాలి

- డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వాణి



ప్రతిజ్ఞ చేస్తున్న డైట్ కళాశాల విద్యార్థినులు

నల్లగొండ : ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగిఉండాలని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ వాణి కోరారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని డైట్ (డిస్ట్రిక్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్) కళాశాల ఆవరణలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించారని, ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పాఠశాల, కళాశాల వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థినులతో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆర్టీఓ లావణ్య, ఇన్‌స్పెక్టర్ స్వప్న, ఏఎంవీఐలు చిరంజీవి, సోనీ, కిరణ్‌కుమార్, కానిస్టేబుల్స్ సంజీవ, చంద్రకాంత్, శాలిని పాల్గొన్నారు.



డైట్ కళాశాలలో ముగ్గు వేస్తున్న విద్యార్థినులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న వాణి

చిట్యాలకు చేరుకున్న గోరక్ష మహాపాదయాత్ర



చిట్యాలలో పాదయాత్ర సభ్యులు

చిట్యాల : గోవులను సంరక్షించాలని కోరుతూ భారత గోసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన గోరక్ష మహా పాదయాత్ర గురువారం రాత్రి చిట్యాలకు చేరుకుంది. బాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో ఆర్య సతీష్‌రాజ్, సిద్దు సతీష్‌రాజ్‌లు గత ఏడాది సెప్టెంబర్ 24న కాశ్మీర్‌లో పాదయాత్రను ప్రారంభించి కన్యాకుమారి వరకు నిర్వహించేందుకు బయలుదేరారు. వారికి మండల కేంద్రంలో రాష్ట్ర దూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో పలువురు స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో బీజేపీ నాయకులు మాస శ్రీనువాస్, గంజి గోవర్ధన్, కుర్రబోయిన వేణు, పాల రవివర్మ, రామ్‌చరణ్, సతీష్ పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలి



దీక్షలో మాట్లాడుతున్న సయ్యద్‌హాషం

నల్లగొండ టౌన్ : లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను వెంటనే కేటాయించాలని అవాజ్ కార్యదర్శి సయ్యద్‌హాషం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక గడియారం సెంటర్‌లో ఇళ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాలుగు రోజులుగా లబ్ధిదారులు దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమన్నారు. వెంటనే జిల్లా మంత్రి స్పందించి ఇళ్లను ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అవుట రవీందర్, ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, అద్దంకి నర్సింహ, కోట్ల అశోక్‌రెడ్డి, నర్సింహ, రవీందర్, ఎగ్బాల్, సాజిద్, లతీఫ్, లక్ష్మి, ఫాతిమా, సుజా ఉన్నారు.

నోముల నర్సింహయ్యకు ఘన నివాళి



నకిరేకల్ : నర్సింహయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



నల్లగొండటౌన్ : నర్సింహయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నకిరేకల్ : మాజీ ఎమ్మెల్యే దివంగత నోముల నర్సింహయ్య జయంతిని పట్టణంలో ఆకుల సోమన్న మిత్ర మండలి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మాచర్ల సైదులు, మిత్ర మండలి నాయకుడు గాదగోని కొండయ్య పాల్గొని మాట్లాడారు. నర్సింహయ్య బడుగుల బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, పేదల హక్కుల కోసం పనిచేశాడని కొనియాడారు. కార్యక్రమంలో మిత్ర మండలి నాయకులు బొజ్జ సుందర్, వంటిపాక వెంకటేశ్వర్లు, గున్నేబోయిన శ్రీనివాస్, పాటి యాదగిరిరెడ్డి, ఉగ్గిడి శ్రీనివాస్, వంటిపాక అంబేద్కర్, యానాల శేఖర్‌రెడ్డి, సైదులు, కృష్ణ, ఆకుల సుధాకర్, లింగయ్య, విజయ్ పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే దివంగత నోముల నర్సింహయ్య 69వ జయంతిని గురువారం పట్టణంలోని యాదవ సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బెల్లి నాగరాజు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో చీర పంకజ్‌యాదవ్, పల్లెబోయిన కాశీరాములు, బొబ్బల గోపాలకృష్ణయాదవ్, అల్లి వేణుయాదవ్, చల్లా కోటేష్, పర్వతాలు, సతీష్, లింగయ్య, సత్యనారాయణ, పురుషోత్తం, సురేష్, రఘు, శంకర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

14నుంచి జిలా స్థాయి కబడ్డీ పోటీలు

నల్లగొండ : మండలంలోని చిన్నసూరారం గ్రామంలో ఈ నెల 14నుంచి కేవీఆర్ యూత్ ఫోరం ఆధ్వర్యంలో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పోటీల్లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ.25వేలు, ద్వితీయ బహుమతి రూ.12వేలు, తృతీయ బహుమతి రూ.7వేలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంకు ధనలక్ష్మి, కేవీఆర్ సతీష్, సైదులు, సచిన్, గోయల్, నాని ఉన్నారు.

సభను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్ : పట్టణంలో ఫిబ్రవరి 27న ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ నిర్వహించే మాదిగ సంఘాల మహాసభను జయప్రదం చేయాలని మహాకూటమి జిల్లా అధ్యక్షుడు గోసంగి శ్రీనుమాదిగ పిలుపునిచ్చారు. గురువారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బిపంగి విక్రమ్, సాయి, మహేష్ ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

చండూరు : మండలంలోని బంగారుగడ్డ జెడ్పీ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు గురువారం గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు – అరుణ దంపతులు స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సీహెచ్.రామలింగయ్య, ఉపాధ్యాయులు నరసింహాచారి, టి.వెంకటేశ్వర్లు, బాబమ్మ, తులసి, యశోద, శోభారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కార్యదర్శి సస్పెన్షన్

మర్రిగూడ : మండలంలోని ఖుదాబాక్షపల్లి జూనియర్ పంచాయతీ కార్యదర్శి నక్క పార్వతిని ఈనెల 4న కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీఓ జి.చినమునయ్య గురువారం తెలిపారు. పార్వతి అనుమతి లేకుండా సెలవులు తీసుకున్నందున ఆ చార్జ్ బాధ్యతలు ఇవ్వని కారణంగా సస్పెండ్ చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నాంపల్లి : మండలంలో 72మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దేవాసింగ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ దయాకర్‌రెడ్డి, నాయకులు రవీంధర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, వెంకటయ్య, కొండల్, లబ్ధిదారులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

కట్టంగూర్ : మండల కేంద్రానికి చెందిన గుండగోని పద్మ గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాలనర్సయ్య పద్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట పోగుల నర్సింహ, జనార్దన్, రమేష్, యాదయ్య, అంజయ్య ఉన్నారు.

నకిరేకల్ : మండలంలోని ఓగోడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు చిట్టిపాక కృష్ణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయాడు. గురువారం టీపీసీసీ నాయకుడు దైద రవీందర్ అతడిని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నకిరేకల్ మార్కెట్ వైస్‌చైర్మన్ దూలం సోమయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రంగు వీరయ్య, నాయకులు సత్యనారాయణరెడ్డి, బుర్రి వెంకటయ్య, చిట్టిపాక విజేందర్, వెంకటయ్య, పరుశురాములు, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

లక్ష్య సాధనకు కృషి చేయాలి

కట్టంగూర్ : క్రీడాకారులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిరంతర సాధనతో ప్రతిభ చాటాలని ఎంఈఓ అంబటి అంజయ్య, నకిరేకల్ ఏవీఎం కళాశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్న అన్నారు. మండలంలోని చెర్వుఅన్నారం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ పోటీల ఎంపికకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పాలు, గుడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హ్యాండ్‌బాల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి సట్టు గోపి, ఉపాధ్యాయులు రాంమ్మోహన్, శ్రీనివాస్, కోటిలింగం, నగేష్, లింగయ్య, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

చండూరు(గట్టుప్పల్) : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎంఈఓ అమృతాదేవి అన్నారు. గురువారం గట్టుప్పల్ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడల ప్రారంభంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, పసుపుల ఏడుకొండల్, కర్నాటి సుధాకర్, కర్నాటి వెంకటేశం, నవీన్, సురేందర్ పాల్గొన్నారు.

ఫాతిమా షేక్‌కు ఘన నివాళులు

నల్లగొండ టౌన్ : మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయురాలు అమ్మ ఫాతిమాషేక్ అని అవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి సయ్యద్‌హాషం కొనియాడారు. గురువారం స్థానికంగా గడియారం సెంటర్ వద్ద ఫాతిమాషేక్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎగ్బాల్‌సాజిద్, ఎండీ సలీం, తుమ్మల పద్మ, నగీన, ఫా తిమాభేగం, గౌసియా, వహిదాబి, ఫర్వీన్, లతీఫ్, సుల్తాన్, రిజ్వాన్, లక్ష్మి, రవీంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం డీపీఆర్ ఆమోదించడం హర్షణీయం

మునుగోడు : ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డిండి ప్రాజెక్టును ప్రభుత్వం డీపీఆర్(డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్టు) ఆమోదించడం హర్షణీయమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యధికంగా ఫ్లోరిన్ సమస్య నెలకొన్ని ఉన్న మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగు నీరు అందించే డిండి ప్రాజెక్టుకు డీపీఆర్ ప్రకటించాలని పార్టీ ఆధ్వర్యంలో ఎంతో కాలంగా ఆందోళనలు చేపట్టమన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు యసరాని శ్రీను, వరికుప్పల ముత్యాలు, అనుమయ్య, లింగస్వామి, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్గో హమాలీ కూలి రేట్లు పెంచాలి



కార్మికులకు సభ్యత్వాలు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

రామగిరి(నల్లగొండ) : ఆర్టీసీ కార్గో సర్వీస్‌లో పనిచేస్తున్న హమాలీల కూలి రేట్లను పెంచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. నల్లగొండ డిపోలో పనిచేస్తున్న ఆర్టీసీ కార్గో హమాలీలకు గురువారం యూనియన్ సభ్యత్వం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 92డిపోలలో సుమారు 4వేల మంది కార్మికులు కార్గోలో తక్కువ కూలీతో పని చేస్తున్నారని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా చాలీచాలని వేతనాలతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. అదే విధంగా కార్మికుల కుటుంబాలకు బస్‌పాస్‌లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్గో హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కొంక అంజయ్య, కోశాధికారి నీలం నర్సింహ, సభ్యులు కట్ట నరసింహ, మల్లేష్, పులకరం మల్లికార్జున్, కొంక అశోక్, జోగు శంకర్, చాపల శీను, నర్సింహ, కట్ట నాగయ్య, భిక్షం, శంకరయ్య పాల్గొన్నారు.

రెండు వర్గాల మధ్య ఘర్షణ.. ఇద్దరికి కత్తిపోట్లు

నకిరేకల్: చేపల క్రయ విక్రయాలకు సంబంధించిన డబ్బుల విషయమై రెండు వర్గాల మధ్య ఘర్షణ జరగగా.. ఇద్దరు వ్యక్తులు కత్తిపోట్లకు గురై తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన నకిరేకల్ పట్టణంలో గురువారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సూర్యాపేట ప్రాంతానికి చెందిన సంజయ్ భార్గవ్, నకిరేకల్‌కు చెందిన ప్రేమ్‌కుమార్ కలిసి చేపల వ్యాపారం చేస్తున్నారు. ప్రేమ్‌కుమార్ నకిరేకల్‌కు చెందిన మరో చేపల విక్రయాదారుడు నాగస్వామికి రూ.12వేలు ఇవ్వాల్సి ఉంది. డబ్బుల విషయమై ఇద్దరి మధ్య వివాదం కొనసాగుతోంది. గురువారం నకిరేకల్ పట్టణంలోని పద్మానగర్ జంక్షన్ సమీపంలో ఓ వైన్ షాప్ వద్ద సంజయ్ భార్గవ్, ప్రేమ్‌కుమార్ ఉండగా.. నాగస్వామి తన మిత్రులు ఉదయ్, క్రాంతి, వెంకన్న, అజయ్‌ను అక్కడి తీసుకెళ్లాడు. ఈ క్రమంలో వారి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో సంజయ్ భార్గవ్, ప్రేమ్‌కుమార్‌పై నాగస్వామి, అతడి స్నేహితులు కలిసి కత్తులతో దాడికి దిగారు. ఈ దాడిలో సంజయ్ భార్గవ్, ప్రేమ్‌కుమార్ కత్తిపోట్లకు గురై తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం తెలుసుకున్న నకిరేకల్ సీఐ రాజశేఖర్, ఎస్ఐలు లచ్చిరెడ్డి, సురేష్ ఘటనా స్థలానికి చేరకుని గాయపడిన సంజయ్ భార్గవ్, ప్రేమ్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దాడి చేసిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

టౌన్ ప్లానింగ్ ఉద్యోగం సాధించిన బొల్లెద్దు గురునాథ్



నల్లగొండ : మండలంలోని శేషమ్మగూడెం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి బొల్లెద్దు గురునాథ్ టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ అధికారిగా గురువారం ఉద్యోగం సాధించాడు. తినడానికి తిండి కూడా సరిగా లేని పరిస్థితుల్లో తండ్రి సైదులు తాపీమేస్త్రీ పనిచేస్తూ, తల్లి వ్యవసాయ కూలిగా గురునాథ్‌ను కష్టపడి చదివించి ఉద్యోగం సాధించేందుకు దోహదపడ్డారు. తాను ఉద్యోగం సాధించడానికి జిల్లా పరిషత్ స్టడీ సెంటర్ ఎంతో ఉపయోగపడిందని గురునాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురునాథ్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డికి, మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపా డు. మంత్రి వెంకట్‌రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.లక్షా25వేలతో జెడ్పీ స్టడీ సెంటర్‌లో పుస్తకాలు ఏర్పాటు చేయించారని తెలిపారు.